బీఆర్ఎస్‌కు అండగా నిలువాలి

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నీలగిరి/ నల్లగొండ రూరల్/ నల్లగొండ సిటీ, నవంబర్ 2: నల్లగొండ నియోజకవర్గంలో అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు బీఆర్ఎస్‌కు అండగా నిలువాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ మండలం వెలుగుపల్లి, కనగల్ మండలం పర్వతగిరి, నల్లగొండ పట్టణంలోని పలు వార్డులకు చెందిన సుమారు వెయ్యి కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 ఏండ్లుగా గోసతీసిన నల్లగొండ గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ తీసుకున్న దత్తత ప్రకారం ప్రస్తుతం హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దని, అభివృద్ధిని కాంక్షించే వారంతా తనను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్లు వట్టిపల్లి శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, రంజిత్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బోనగిరి దేవేందర్, సందినేని జనార్దన్‌రావు ప్రసన్న, మాజీ ఎంపీపీ నారబోయిన భిక్షం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేవవెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, కనగల్ ఎంపీపీ కరీంపాషా, దర్వేశిపురం ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి, కనగల్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని యాదయ్య, సీనియర్ నాయకులు వంగాల సహదేవ్‌రెడ్డి, సర్పంచ్ చెగోని అంజమ్మ తదితరులున్నారు.

కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

పార్టీలో చేరిన వారు వీరే..

పట్టణంలో 31వ వార్డు నుంచి పుట్ట కోటయ్య ముదిరాజ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట చంద్రశేఖర్, 47వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జి సింగారపు విజయ్‌కుమార్, నాయకులు సంతోష్, కోటి, 20వ వార్డు నుంచి గోగుల యాదగిరి, బయ్య కృష్ణ, కనగల్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నీలకంఠ జగ్గయ్య, నకిరేకంటి నర్సింహ, జంపాల యాదగిరి, మామిడాల శివ, ఎస్‌కే మహబూబ్ జానీ, సోమమ్మ, మెండికత్తి చంద్రయ్య, నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ వార్డు సభ్యుడు పోతేపాక సతీశ్, కాంగ్రెస్ నాయకులు శైలేందర్, ఓర్సు సైదులు, కె. కొండయ్య కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌లో చేరిన కనగల్ మండల నాయకులతో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి

- కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

రాజకీయ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నల్లగొండ, నవంబర్ 2: శాసన సభ ఎన్నికల నేపద్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిదులు సహకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్ కోరారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ అపూర్వ రావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. శుక్రవారం నోటిఫికేషన్ విడుదల కానున్నందున నామినేషన్లు, స్క్రూట్నీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ వరకు జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని పార్టీల ప్రతినిదులు సహకరించాలని అన్నారు. ఆర్వో కార్యాలయాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని నామినేషన్లు వేసే వారు ఆన్‌లైన్లో ఎన్‌కోర్ యాప్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో ఆర్ఓ కార్యాలయంలో దాఖలు చేయాలన్నారు. ఆర్ఓ కార్యాలయాలకు అభ్యర్థితో కలిపి ఐదుగురికి మించి రావద్దని అన్నారు. అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తులను నియోజక వర్గ వ్యక్తులే ప్రతి పాదిస్తున్నట్లు ఉండాలన్నారు. అనంతరం ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ ఎలాంటి సంఘటనలు జరగకుండా సహకరించాలని కోరారు. సమావేశంలో ఆయా పార్టీల ప్రతినిధులు బక్క పిచ్చయ్య, మల్లికార్జున్, లింగస్వామిలు పాల్గొనగా అధికారుల్లో ఎస్డీసీ హరి సింగ్, డీటీ విజయ్ పాల్గొన్నారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- జిల్లా వ్యాప్తంగా ఆరు ప్రాంతాల్లో ఆర్ఓ కేంద్రాలు
- ఈ నెల 10వరకు నామినేషన్లు..13న స్క్రూటినీ, 15న ఉపసంహరణ

నల్లగొండ, నవంబర్ 2: రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజక వర్గాల వ్యాప్తంగా నామినేషన్లను స్వీకరించనున్నట్లు కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. ఆయన గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్పీ అపూర్వరావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 3 నుంచి 10 వరకు ఈ నామినేషన్లు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ల అనంతరం 13న స్క్రూట్నీ నిర్వహించి 15న ఉపసంహరణకు గడువు విధించినట్లు తెలిపారు. ఆ తర్వాత ఈ నెల 30న ఉదయం 7 నుంచి ఐదు గంటల వరకు పోలింగ్ నిర్వహించి డిసెంబర్ 3న కౌంటింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. నామినేషన్లు నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ, చండూర్ ఆర్డీఓ కార్యాలయాల్లో ఆయా నియోజక వర్గాలకు సంబంధించి నామినేషన్లు స్వీకరించనుండగా నకిరేకల్, నాగార్జున సాగర్ నియోజక వర్గాల్లో తాసీల్దార్ కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు.

అలాగే జిల్లాలో 1,766 పోలింగ్ స్టేషన్లు ఉండగా వాటిలో పట్టణ ప్రాంతాల్లో 356, గ్రామీణ ప్రాంతాల్లో 1410 ఉండగా వీటిలో 314 పోలింగ్ స్టేషన్లు క్రిటికల్ పీఎస్‌లు కాగా అక్కడ భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల్లో భద్రత పెంచినట్లు తెలిపారు.

ఎన్నికల సందర్భంగా అందరూ సహకరించాలని నిబందనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

నల్లగొండ, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో శుక్రవారం నల్లగొండ నియోజకవర్గంలో నామినేషన్లు స్వీకరించడానికి సర్వం సిద్ధమయ్యాయి. నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే వారు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేయాల్సి ఉంది. ఇక్కడ ఆర్డీఓగా ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించి నామినేషన్లు స్వీకరించనున్నారు. నల్లగొండ నామినేషన్లను దృష్టిలో పెట్టుకోని ఆర్డీఓ కార్యాలయానికి సమీపంలో రెండు స్టేజీల్లో బార్ కేడ్లు చేశారు. 100మీటర్ల పరిధిలో ఒకటి, 200మీటర్ల పరిధిలో మరోటి ఏర్పాటు చేశారు. నామినేషన్ వేసే వారు వంద మీటర్లలోపు వరకు మూడు వాహనాలు, అభ్యర్థితో కలిసి ఐదుగురు వ్యక్తులకు అనుమతి ఉంటుంది. ఒక్కొక్కరు నాలుగు సెట్ల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. నామినేషన్ వేసే సమయంలో తమ అఫిడవిట్‌ను ఫామ్-26లో అన్ని కాలమ్స్‌ను ఫిల్ చేసి అందచేయాల్సి ఉంటుంది. కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందున నామినేషన్ వేసే సమయంలో అభ్యర్థి కార్యాలయంలోకి వచ్చిన, పోయిన సమయం పూర్తిగా రికార్డ్ అవుతుంది. మీడియాకు కూడా లోపలికి అనుమతి లేకపోగా నామినేషన్ల వివరాలు ఆర్ఓ కార్యాలయమే విడుదల చేయనుంది.నామినేషన్ చార్జి ఓపెన్ కేటగిరికి రూ.10వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే సంబంధిత తాసీల్దార్ నుంచి జారీ చేయబడిన కుల ధ్రువీకరణ పత్రంతో రూ.5 వేలు చెల్లిస్తే సరిపోతుంది.

నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తయ్యాయి

నల్లగొండ నియోజక వర్గానికి సంబంధించి స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రిటర్నింగ్ కార్యాలయం ఏర్పాటు చేశాం. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సీసీ కెమెరాలు, బారికేడ్లు నిర్మించాం. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలి.

–రవి, ఆర్ఓ, నల్లగొండ

జూనియర్ కళాశాలకు సామగ్రి అందజేత

రామగిరి, నవంబర్ 2: నల్లగొండలోని కేపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారు చేయూత అందించారు. గురువారం కళాశాలను సందర్శించి 22 గ్రీన్ బోర్డులు, 26 ఫ్యాన్స్, బుల్లెట్ బోర్డు, సౌండ్ సిస్టమ్‌తో కలిపి రూ. 3 లక్షల విలువ చేసే సామగ్రిని అందించారు. ఆ క్లబ్ చెందిన ఇడుకుళ్ల యశ్రీ కూతురు ఇడికుళ్ల శారదారమేశ్ 28వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అం దింటచినట్లు తెలిపారు. డీఐఈఓ దస్రూనాయక్, ప్రిన్సిపాల్ కె.నరేంద్రకుమార్ వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఎంజేఎఫ్ జగిని భీమయ్య, లైన్స్ క్లబ్ చార్టెట్ ప్రెసిడెంట్ ఎంజేఎఫ్ ఏచూరి మురహరి,రత్నాచారి, ఎంవీ గోనారెడ్డి, అశోక్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం

నల్లగొండ సిటీ/ నకిరేకల్ , నవంబర్ 2 : విద్యుత్ వినియోగదాలు తమ సమస్యలు తెలిపేందుకు శుక్రవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్న నల్లగొండ డీఈ వెంకటేశ్వర్లు,నకిరేకల్ ఏడీఈ మట్ట శ్రీకాంత్ గురువారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ రోడ్డులో ఉన్న డివిజనల్ ఇంజినీర్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

ముగిసిన బాస్కెట్‌బాల్ పోటీలు

- వర్సిటీ జట్టు ఎంపిక చేసిన అధికారులు, కోచ్‌లు

రామగిరి, నవంబర్ 2: మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో బుధ, గురువారంలో ఎంజీయూలో స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్సిటీ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఉత్తమ ప్రతిభ చూపిన స్త్రీ, పురుషులను ఎంజీయూ బాస్కెట్ బాల్ జట్టుకుకోచ్‌లు, అధికారులు ఎంపిక చేసినట్లు ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. త్వరలో దేశంలోని వివిధ యూనివర్సిటీల్లో జరిగే అంతర యూనివర్సిటీ టోర్నమెంట్(ఐయూటీ)లకు వీరిని పంపిస్తామని వెల్లడించారు. ఎంజీయూకైన విద్యార్థులకు ఎంజీయూ వీసీ ప్రొఫెస్ సీహెచ్. గోపాల్‌రెడ్డి, ఓఎస్‌డీ ప్రొఫెసర్ అల్వాల రవితోపాటు అధికారులు అభినందనలు తెలిపారు. కాగా పురుషుల ఐయూటీ పోటీలు యూనివర్సిటీ ఆఫ్ కేరళలో ఈనెల 13 నుంచి 18వరకు జరిగే పోటీలకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంజీయూ డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ఆర్.మురళీ, వివిధ కళాశాలల పీడీలు కడారి మల్లేశ్ పాల్గొన్నారు.

ఎంపికైన పురుషుల జట్టుతో అధికారులు

ఎంపికైన విద్యార్థులు వీరే..

- జె.పవన్, ఎస్‌కె.వాసిన్, ఎస్‌కె.వాసిక్యూ, ఎన్‌జీ కళాశాల నల్లగొండ
- ఎం.శంకర్, కే.నరేశ్ – డాక్టర్ ఎం.ఎం.ఆర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల చౌటుప్పల్
- ఎ.వెంకటేశ్, ఎన్.వినయ్‌భాస్కర్, జి.గోపి రెడ్డి, జోన్న ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల , అయిటిపాముల, కట్టంగూర్
- బి. అఖిల్ – ఎంజీయూ ఆర్ట్స్ కళాశాల
- పి.రమేశ్ –ప్రభుత్వ డిగ్రీ కళాశాల,హలియా
- కె.భాను ప్రకాశ్, డి.వెంకటశివ సాయి – ఎంజీయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల

మహిళా విభాగంలో..

- సి.శ్వేత, కె.లావణ్య, డి.హేమ, శ్రీగోపాల కృష్ణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, శ్రీరాంపురం–హలియా.
- డి.శిరీష, ఎం.సాయి వర్షిత, జె.ప్రవళిక, టీఎస్‌డబ్ల్యూ ఆర్‌డీసీ– భువనగిరి.
- బి.నవ్య, టి.మానస, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, ఎంజీయూ
- కె.లికిత, కె.సుధారాణి – టీఎస్‌డబ్ల్యూ ఆర్‌డీసీ – సూర్యాపేట
- కె.పావని – ఎన్‌జీ కళాశాల– నల్లగొండ
- ఎన్.నిర్మల – డాక్టర్ ఎం.ఎం.ఆర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల – చౌటుప్పల్

చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి, నవంబర్ 2: తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ , విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైదరాబాద్ పోస్టర్‌ను గురువారం నల్లగొండలోని పాతబస్తీలో ఆ సం ఘం నాయకులు ఆవిష్కరణ చేశారు. ఈనెల 5న ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించే మహాసభకు అత్యధికంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోల్లోజు సత్యనారాయణ, రాచకొండ గిరి, గోపి, సత్యం, చంద్రశేఖర్, చొల్లెటి హరిప్రసాద్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు